ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 15
సంచిక : 92
పేజీలు : 4

ఆదివారం, నవంబర్ 30, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఎస్ఐ ఉద్యోగం వదిలి.. సర్పంచ్ బరిలోకి



**టీ మీడియా , నవంబర్ 29,కోదాడ:** కోదాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇంకా నాలుగు నెలల పదవీకాలం మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడం సూర్యాపేట జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సమాచారం ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఉద్దేశంతో ఆయన వీఆర్ఎస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన అనుభవాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగించాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎస్ఐ స్థాయి అధికారుడు రాజకీయ బరిలోకి దిగడం స్థానికంగా చర్చనీయాంశం కావడంతో పాటు, రానున్న పంచాయతీ రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# 24 గంటలు త్రాగునీటి సరఫరా

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-220 కోట్లతో శంకుస్థాపన**



**టీ మీడియా ,నవంబర్ 29,ఖమ్మం:**ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 2004లో శిలాఫలకం

# నేటికి ఉసులేని రోడ్డు

### ఓట్లు బహిష్కరణ గ్రామస్తులు





**టీ మీడియా, నవంబర్ 29, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోని రేగులగూడెం, అనంతరం, రామకృష్ణాపురంగ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్లు 2004లో పెట్టిన శిలాఫలకం ఇప్పటికీ అలాగే ఉంది. కానీ%ొ% ఆ శిలాఫలకం చెప్పే రోడ్డు మాత్రం ఎప్పుడూ ఈ గ్రామం ముఖం చూడలేదని గ్రామస్థులు తీవ్ర ఆవేదనతో వాపోతున్నారు. ఇరవై ఏళ్లుగా శిలాఫలకం మాత్రమే వెలిసింది%ొ% రోడ్డు మాత్రం ఎడారి మట్టి,కంకర రాళ్ళ దారి గానే ఉంది అని ప్రజలు మండిపడుతున్నారు.ఏపీ ప్రభుత్వ కాలంలో శిలాఫలకం, కానీ తెలంగాణ వచ్చినా రోడ్డు మాత్రం రాలేదన్న విమర్శలు2004 నవంబర్ 6న అప్పుడు ఏపీ ప్రభుత్వం పేరుతో ఏర్పాటు చేసిన ఈ బోర్డు, సిఎంజిఎస్ వై ఫేస్ 3 రోడ్డు నిర్మాణం అని ప్రకటించినా%ొ% నేటికీ పనులు పూర్తిగా లేవు. ప్రభుత్వం మారింది, రాష్ట్రం మారింది%ొ% కానీ రేగులగూడెం దారి మాత్రం మారలేదంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కంకర మాత్రమే వేసి దశాబ్దాలుగా మేమెందుకు శిక్ష పడాలి అని అంటున్నారు.2004 లో వేసిన కంకరే ఇప్పటికీ రహదారి అని చూపించాల్సిన పరిస్థితి. గుంతలు, పెద్ద పెద్ద రాళ్లు, మట్టి దారి కారణంగా వాహనాలు నడపడం అసాధ్యమవుతోందని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.108 లాంటి అత్యవసర సేవలు అయినా అంబులెన్స్ కూడా ఈ దారిపైన రాలేక పోవడంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి%ొ% ఇంకా ఏం కావాలి అధికారులకు అని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఎన్నికలప్పుడు మాత్రమే గుర్తొచ్చే రేగులగూడెం**

ప్రతి ఎన్నికలకూ హామీలు, పర్యటనలు, సమావేశాలు%ొ% కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే రేగులగూడెం పేరు కూడా గుర్తు పెట్టుకోరని ప్రజలు మండిపడుతున్నారు. శిలాఫలకం పెట్టటం కోసం వచ్చిన ధైర్యం%ొ% రోడ్డు వేసే ధైర్యం మాత్రం ఏళ్లుగా ఎవరికీ రాలేదా అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎన్నికల బహిష్కరణ బాంబు**

రోడ్డు వెంటనే వేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికలను పూర్తిగా

మిగతా 2లో



## చారిత్రాత్మక వేడుక,

# పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,నవంబర్ 29,భద్రాద్రి కొత్తగూడెం:**చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం , సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు.అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారువిద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి , రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్

మిగతా 2లో

# ఊరిని గెలిపించేలా నిర్ణయాలుండాలి

## ఏసీపీ తిరుపతి రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 29 , ఖమ్మం రూరల్ :** ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగితే ఆ గ్రామం సుభిక్షంగా ఉంటుందని, ఈ విషయాన్ని గ్రహించి ప్రతి రాజకీయ నాయకుడు, కార్యకర్త ఊరు గెలిచే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ముష్కరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏసీబీ మాట్లాడారు. వచ్చే పక్షం రోజులు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియ నుంచి మొదలుకుని అభ్యర్థులు విజయం సాధించిన తర్వాత సైతం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిత్యం కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలన్నారు.

**ప్రతి సెక్టార్‌కు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్**

గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ పరిధిలో 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలు చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. కుల, మతాలుగా విభజించి ప్రచారం నిర్వహించరాదన్నారు. పోలింగ్ కేంద్రం చుట్టూ ఉన్న 200 మీటర్ల లోపు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ స్టేషన్‌కు తీసుకోవచ్చు ఓటు హక్కు వినియోగించే విధంగా ఎన్నికల సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీ నాయకుల ప్రమేయం ఉండవద్దన్నారు. సోదరభావంతో సంయమనం పాటిస్తూ ఎన్నికల ప్రచార ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పోలింగ్ ఓట్ల లెక్కింపు అనంతరం ఊరేగింపులు పూర్తిగా నిషేధమని, ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు నిర్వహించినట్లయితే ఒకరోజు ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మండలంలో 8 సెక్టార్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్‌కు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాధ్యమైనంత వరకు గ్రామస్తులు తమకు ఆమోదయోగ్యమైన వ్యక్తిని గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అందరికీ మంచిదన్నారు.

**ఎన్నికల ప్రశాంతత అందరి బాధ్యత**

ఎన్నికల సమయంలో ఎలాంటి సందేహాలు, ఇతర విషయాలు మీ పరిధిలోకి వచ్చినట్లయితే రూరల్ సీఐ, ఏసీపీ, జోనల్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, మండలంలో మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే రాబోయే రోజుల్లో సదరు వ్యక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని, ఈ పక్షం రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణ 24 గంటల పాటు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పుష్కరాజ్, పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆయా గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వంగవీడు బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్

**టీ మీడియా ,నవంబర్ 29, మధిర** వంగవీడు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దొండపాటి నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అతనితో పాటు పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. నామినేషన్ ప్రక్రియను అధికారులు స్వీకరించారు.గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు%-%రోడ్లు వంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని దొండపాటి నాగమణి తెలిపారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగవీటి గ్రామం మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధినేనిగూడెం పంచాయతీ ఏకగ్రీవం



**టీ మీడియా ,నవంబర్ 29, మధిర:** మండలం సిద్ధినేనిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి వేల్పుల వెంకట్ రావమ్మ ఒక్క నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె ఏకగ్రీవం అయ్యారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సొంత గ్రామం అయిన సిద్ధినేనిగూడెం గ్రామపంచాయతీ ఏకగ్రీవం కావడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 2004లో శిలాఫలకం

బహిష్కరిస్తామని గ్రామస్థులు స్పష్టం చేశారు.
శిలాఫలకాన్ని చూసి మేము ఓటు వేయం.రోడ్డు వేస్తేనే ఓటు వేయటానికి బూత్ లో అడుగు పెడతాం అని గ్రామ పెద్దలు ఘాటుగా హెచ్చరించారు.

**అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ గ్రామస్తుల ఆగ్రహం**

రేగులగూడెంలో రోడ్డు పేరుతో ఉన్నది శిలాఫలకం మాత్రమే. రోడ్డు లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.శిలాఫలకం ఏర్పాటు అయిన 20 ఏళ్లయ్యాయి%ఔ% రోడ్డు ఎక్కడ ? బడ్జెట్ ఎక్కడ ? బాధ్యత ఎవరిది ? అంటూ ప్రజలు నిలదీస్తున్నారు.

## చారిత్రాత్మక వేడుక

ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు.
.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

### సింగరేణి సీఐ ఎన్.సాగర్




**టీ మీడియా, నవంబర్ 29, సింగరేణి ( కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి, కామేపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ శాంతి భద్రతలపై పోలీసులు నిఘా పెంచారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సింగరేణి సీఐ ఎన్. సాగర్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన స్పష్టం చేశారు.వాట్సాప్ సహా సోషల్ మీడియాలో పరిస్థితిపై కూడా నిఘా పెట్టారన్నారు. గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు, కుల%-%మతాలను విమర్శించే వ్యాఖ్యలు, ఉద్రిక్తతలకు దారితీసే వీడియోలు%-%మెసేజ్‌లు షేర్ చేస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రూప్ అడ్మిన్లే మొదట బాధ్యత వహించాలని, అనుచిత పోస్టులు కనిపించిన వెంటనే తొలగించాలని సూచించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్తే వారిపై చట్టపరమైన విచారణ జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా కొనసాగాలంటే ప్రతి ఓటరు, ప్రతి కార్యకర్త పోలీసులకు సహకరించాలని సీఐ సాగర్ కోరారు. శాంతి భద్రతల్ని భంగం కలిగించే ఎలాంటి చర్యలను పోలీసులు సహించబోమని స్పష్టం చేశారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి. సిఐ. మురళి.



**టీ మీడియా ,నవంబర్ 29, ముదిగొండ :** మండలం అన్ని గ్రామాల్లో శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని రాజకీయ పార్టీలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ,ఎదుటివారికి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈరోజు నుండి బైండ్ యువర్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా వ్యక్తిగత పోస్టులను, రాజకీయ పార్టీలను కించపరుస్తూ, ఉద్దేశపూర్వకంగాని , వ్యక్తిగత కక్షలు గాని, పోస్ట్ చేయొద్దని తెలిపారు. ఎలాంటి చిన్న సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని లేదా 100కు డయల్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




### నేటి నుండి మండలంలో

## నామినేషన్ల స్వీకరణ

**టీ మీడియా, నవంబర్ 29 , ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలో నామినేషన్ల స్వీకరణ ఆదివారం నుండి ప్రారంభం కానుంది. మండల పరిధిలోని 21 గ్రామాలు, 202 వార్డులకు పోటీ చేసే అభ్యర్థుల నుండి సంబంధిత ఎన్నికల అధికారులు ఈ నెల 30 నుండి డిసెంబర్ 02 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఇందుకుగాను ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరణకు 8 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. క్లస్టర్ నంబర్ 01 కామంచికల్ గ్రామపంచాయతీ ఆఫీస్‌లో కామంచికల్, దారేడు, పడమటి తండాకు సంబంధించిన సర్పంచులు, వార్డు సభ్యుల నుండి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. క్లస్టర్ నంబర్ 2 పోలేపల్లి జీపీ ఆఫీస్‌లో పోలేపల్లి, గొల్లపాడు, పల్లెగూడెం పంచాయతీలకు సంబంధించి, క్లస్టర్ నంబర్ 3 తీర్థాల గ్రామ పంచాయతీ ఆఫీసులో తీర్థాల, మంగళగూడెం, పోలిశెట్టి గూడెం, క్లస్టర్ నంబర్ 4 గూడూరుపాడు జీపీ కార్యాలయంలో గూడూరుపాడు, తనగంపాడు, తస్న తండా పంచాయతీల సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుంది.
క్లస్టర్ నంబర్ 5 ఎం వెంకటయ్యపాలెం జీపీ ఆఫీస్‌లో ఎంవి పాలెం గ్రామానికి సంబంధించిన సర్పంచ్, వార్డు మెంబర్లకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించనున్నారు. క్లస్టర్ నంబర్ 6 ఆరెంపుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆరెంపుల, కొండాపురం గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్లకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించనున్నారు. క్లస్టర్ నంబర్ 7 ఆరెకోడు గ్రామ పంచాయతీ ఆఫీసులో ఆరెకోడు, ఆరెకోడుతండా, చింతపల్లి గ్రామాలకు సంబంధించిన నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. అదేవిధంగా క్లస్టర్ నంబర్ 8 తల్లంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తల్లంపాడు, పొన్నెకల్లు గ్రామాలకు సంబంధించిన నామినేషన్లను అధికారులు స్వీకరించడం జరుగుతుంది. డిసెంబర్ 14వ తేదీన సర్పంచ్, వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 35,797 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## ఇనుగుర్తి లో 144 సెక్షన్: ఎస్సై కరుణాకర్



**టి మీడియా, నవంబర్ 29 ,ఇనుగుర్తి:**స్థానిక సంస్థల ఎన్నికలు పురస్కరించుకొని ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడంతో ఇనుగుర్తి మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై గంగారపు కరుణాకర్ తెలిపారు. మండల కేంద్రమైన ఇనుగుర్తి తో పాటు మండలంలోని గ్రామాలలో నలుగురు కన్నా ఎక్కువ మంది ఒకే చోట గుంపుగా ఉండవద్దని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు

**టీ మీడియా , నవంబర్ 29, కూసుమంచి**

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మల్లేపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ, పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గ్రామాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఇందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మాజీ సర్పంచ్ తాళ్ళూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, హైస్కూల్ ఎస్ఎంసి చైర్మెన్ తెలగమల్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చీర్ల ముత్తయ్య, కట్టా రంగయ్య, వక్కంతుల శ్రీనివాస్, పార్టీ శాఖ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రూ.2.50లక్షల ఎల్ వోసీ మంజూరు

### -అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి

**టీ మీడియా , నవంబర్ 29,ఖమ్మం:** నగరంలోని ఖిల్లా బజార్ కు చెందిన మహమ్మద్ రజియా.. మూత్రపిండాల వ్యాధి అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు బాధితురాలి కుమార్తెకు.. శనివారం తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి ఎల్ఓసి మంజూరు పత్రం అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని.. వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మియా భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## చివరి రోజు రాత్రి దాకా నామినేషన్ లు

**టీ మీడియా ,, నవంబర్ 29, నెల్లికుదురు/ఇనుగుర్తి:**సర్పంచి,వార్డు సభ్యుల ఎన్నికలు పురస్కరించుకొని చివరి రోజు శనివారం నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలలోని పలు గ్రామాలలో నామినేషన్ల పర్వం రాత్రి దాకా కొనసాగింది. ఎలక్షన్ కమిషన్ గడువు సాయంత్రం 5గం.ల వరకే అయినప్పటికీ సంబంధిత నామినేషన్ స్వీకరణ కేంద్రాలలోని ఆవరణాల లో నామినేషన్ పత్రాలు అధికారులకు అందజేసేందుకు క్యూ లైన్ లో ఉన్న వారందరికీ చీటీలు ఇచ్చి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. రెండు మండలాలకు చెందిన సర్పంచి,వార్డు సభ్యుల టోటల్ నామినేషన్ల సంఖ్య ఇంకా అందాల్సి ఉందని ఆయా మండలాల ఎంపీడీవోలు సింగారపు కుమార్, పార్థసారథి తెలిపారు.



## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా చందు నాయక్

**టీ మీడియా ,నవంబర్ 29,బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ చందు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,శ్రేయస్సు కోసం తాను కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. మూడోసారి ప్రజలు ఆశీర్వాదం అందించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.గ్రామంలోని ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారుల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టనున్నట్లు తెలిపారు.

# కోల్ ఇండియా కబడ్డీ

### -పోటీలకు వీక్షకులు కరువు

**టీ మీడియా , నవంబర్ 29, రామవరం:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు పోటాపోటీగా కనువిందుగా సాగుతున్నాయి. సంస్థ డైరెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కాగా అధికారుల వైఫల్యం వల్ల కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలకు తగినంత ప్రచారం కల్పించకపోవడంతో కార్మికులు, ప్రభావిత గ్రామాల ప్రజలు, క్రీడాభిమానులు ఎవ్వరూ ఈ క్రీడా ఈవెంట్ వీక్షణకు రాకపోవడంతో గ్యాలరీల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి.క్రీడా కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ పోస్టర్లు, బ్యానర్లు, సోషల్ మీడియా ప్రచారం, ప్రకటనలు తగినంతగా లేనందున ఈవెంట్ గురించి సమాచారం జనానికి చేరడం లేదని కార్మిక సంఘాల ప్రతినిధులు అన్నారు. కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించే ఇలాంటి పోటీలకు వీక్షకులు అధిక సంఖ్యలో తరలివస్తే క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం ఇచ్చినట్టు ఉంటుందన్నారు. కానీ ఇక్కడ గ్యాలరీల్లో జనాలు లేక కుర్చీలు ఖాళీగా ఉంటుండడంతో క్రీడాకారుల్లోనూ ఉత్సాహం ఆవిరయ్యే అవకాశం లేకపోలేదన్నారు. కార్మిక సంఘాల నాయకులు. క్రీడల పోటీల నిర్వహణకు సంబంధించి కనీసం యూనియన్ నాయకుల సలహాలు, సూచనలు కూడా తీసుకోలేదన్నారు.

**వీక్షించేందుకు రాని సింగరేణి కార్మికులు**

సింగరేణి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలను వీక్షించేందుకు కార్మికులెవ్వరూ కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు.



కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియా, కార్పొరేట్ ఏరియాల్లో పనిచేసే కార్మికులెవరూ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో కనబడడం లేదు. కార్మిక సంఘానికి చెందిన కొందరు నాయకులు ఏదో నామమాత్రంగా వచ్చి హడావుడి చేసి వెళ్లిపోతున్నారు. రాబోయే రోజుల్లో క్రీడా విభాగం, నిర్వాహకులు ప్రచారాన్ని మరింత బలోపేతం చేసి కార్మికులు, పట్టణ ప్రజలు, ప్రభావిత గ్రామాల నివాసితులు, క్రీడాభిమానులు తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.



## అశ్వాపురం కాంగ్రెస్ అభ్యర్థి

### -సదర్ లాల్ నామినేషన్

**టీ మీడియా, నవంబర్ 29, అశ్వాపురం :**అశ్వాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బానోత్ సదర్ లాల్ తన మద్దతు దారులతో భారీ జన సందోహం మధ్య డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ మండల అధ్యక్షురాలు ముత్తినేని సుజాత,టీ డి పీ మండల అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్, మాజీ ఎం పి టీ సి తుళ్లూరి గంగాభవాని, వేములపల్లి మల్లికార్జున్, వేములపల్లి రమేష్, తుళ్లూరి వీరయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు భూతం వెంకటేశ్వర్లు, నాయకులు ముత్తినేని వాసు, టీ డి పి వాసు,రాయల భాస్కర్రావు, కోర్లకుంట కోటేశ్వరరావు,మొరవినేని చంద్రకళ,చిక్కాల పద్మ ల ఆధ్వర్యంలో అశ్వాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ వేసినారు.



## నామినేషన్ కేంద్రంను పరిశీలించిన అధికారులు

**టీ మీడియా , నవంబర్ 29, మోతే :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంను మండల ఎన్నికల అధికారి తిప్పని ఆంజనేయులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల నియామవలి ప్రకారం రెండవ దఫా ఎన్నికల ప్రక్రియ ఆదివారం ఉదయం 10:30 గంటలకు నామినేషన్ మొదలు అవుతుందని సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని నామినేషన్ ప్రక్రియ డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు నామినేషన్ కు కావాల్సిన ప్రతి పత్రం సమర్పించాలని సర్పంచ్ జనరల్ అభ్యర్థులు 2 వేల రూపాయలు ఎస్సి, ఎస్టీ, అభ్యర్థులు వెయ్యి రూపాయలు వార్డు సభ్యులు 250 రూపాయలు నామినేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యం. వెంకన్న, గ్రామ కార్యదర్శి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## జూలూరుపాడు ఎన్నిక ప్రక్రియ నిలిపివేత

**టీ మీడియా , నవంబర్ 29, జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు గ్రామ పంచాయతీకి జరిగే ఎన్నికను రాష్ట్ర హైకోర్టు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. షెడ్యూల్డ్ ఏరియా పరిధిలో లేని జూలూరుపాడు గ్రామాన్ని గిరిజన గ్రామంగా గుర్తించొద్దని జూలూరుపాడు పంచాయతీకి చెందిన వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో జూలూరుపాడు గ్రామానికి మూడవ విడతలో ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలుపుదల చేయడంతో ఎన్నికల ప్రక్రియ నిలిపి వేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి శనివారం వెల్లడించారు. 15 నవంబర్ 2025 న జూలూరుపాడు గ్రామానికి చెందిన తాళ్లూరి రామారావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని, జూలూరుపాడు గ్రామాన్ని షెడ్యూల్డ్ ప్రాంతంగా (గిరిజన గ్రామం) పరిగణించవద్దని పిటిషనర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. జూలూరుపాడు గ్రామం అప్పటి వరంగల్ జిల్లా మధిర తాలూకా అంతర్భాగంగా ఉందని, కాని పాల్వంచ తాలూకాలో జూలూరుపాడు గ్రామం అంతర్భాగంగా ఉన్నట్లు గుర్తించి షెడ్యూల్డ్ గ్రామంగా నోటిఫై చేశారని పిటిషనర్ న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లాడు.



## పోలింగ్ నిర్వహణపై పీవో, ఓపీవోలకు శిక్షణ

**టీ మీడియా , నవంబర్ 29, సత్తుపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నియమించబడిన పీవోలు, ఓపీలకు శనివారం స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ (టీఓటీ) సంభోజు మధుసూదనాచారి ఎన్నికల విధులు- నిర్వహణ- తీసుకోవాల్సిన జాగ్రత్తల అంశంపై అవగాహన కల్పించారు. పోలింగ్ ఏజెంట్ల నియామకాలు, బ్యాలెట్ బాక్సులకు సీలు వేసే విధానం, సర్పంచ్, వార్డు సభ్యులకు రెండు ఓట్లు ఎలా వేయాలనే వివరాలను టీఓటీ మధుసూదనాచారి వివరించారు. దీంతో పాటు వివిధ రకాల పత్రాలు (ఫామ్స్) నింపడం ఎలా, చెల్లుబాటు, చెల్లని ఓట్లను ఎలా వేరు చేయాలనే విషయాలతో పాటు టెండరు, ఛాలెంజ్ ఓట్లపై పీవోలు, ఓపీవోలకు టీఓటీ మధుసూదనాచారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్సీహెచ్ నాగేశ్వరరావు, తహసీల్దారు పున్నం సత్యనారాయణ, ఎంఈవో నక్కా రాజేశ్వరరావు, ఎంపీవో, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## NELAKONDAPALLY CONGRESS PARTY SARPANCH CANDIDATES

| S.No | VILLAGE | RESERVATION | NAME | S/O - W/O |
|---|---|---|---|---|
| 1 | ACHARYULAGUDEM | SC(W) | KOLIKAPONGU UPPALAMMA | SEETHARAMULU |
| 2 | AJAY THANDA | ST(M/W) | TEJAVATH SHIVAJI | BHEEMA |
| 3 | APPALA NARSIMHAPURAM | GEN(W) | MANNE RAJASRI | VENATA NAGESH |
| 4 | AREGUDEM | GEN(W) | KOLETI LAXMI | ASHOK |
| 5 | BODULABANDA | BC(M/W) | KATTEKOLA NAGARJUNA RAO | NARSAIAH |
| 6 | BUDDARAM | SC(M/W) | MELLACHERVU SATHYANARAYANA | VENKATA RATNAM |
| 7 | CHERUVU MADHARAM | BC(M/W) | YADAVALLI SRINU | CHILAKA RAMULU |
| 8 | GUVVALAGUDEM | GEN (W) | RAVELLA JYOTHI | KISHAN |
| 9 | KATTU KACHARAM | ST(M/W) | BANOTH SAIDULU | BHULYA |
| 10 | KONAIGUDEM | GEN (W) | TEGULLA BHAVANI | BHASKAR |
| 11 | KORATLAGUDEM | BC(W) | KOTHAPALLI TRIVENI | VENKATESWARA RAO |
| 12 | KOTHA KOTTURU | ST(W) | MALOTH KALAVATHI | AYODYA RAMAIAH |
| 13 | MANDRAJUPALLI | ST(M/W) | LAVOORI KOTESWARA RAO | FEEKLA |
| 14 | MANGAPURAM | GEN(W) | DHARAVATH ASHOKA RANI | RADHA KRISHNA MURTHI |
| 15 | MOTAPURAM | GEN(M/W) | GUDIMALLA MADHU | KRIHSHNA RAO |
| 16 | MUJJUGUDEM | SC(W) | BODDU RENUKA | SRINIVASA RAO |
| 17 | NACHEPALLI | ST(W) | BHUKYA MOUNIKA | NAGESWARA RAO |
| 18 | PAINAMPALLI | SC(M/W) | KUKKALA NARESH | SUDHARSHAN |
| 19 | RAJARAMPETA | GEN(M/W) | RAYAPUDI RAMARAO | PRABHAKAR RAO |
| 20 | RAMA CHANDRAPURAM | SC(M/W) | DUDDELA PAVAN | VEERABABU |
| 21 | SADHASIVAPURAM | GEN(M/W) | YANDRATHI RUSHIKESH | KOTAIAH |
| 22 | SHANKARAGIRI THANDA | GEN(W) | BANOTH BHARATHI | BABU |
| 23 | THIRUMALAPURAM THANDA | GEN(M/W) | BHUKYA RAVI | HANUMA |
| 24 | ANASAGARAM | SC (W/M) | BODDU RAMBABU - CPM | VEERABABU |

## KHAMMAM RURAL CONGRESS PARTY SARPANCH CANDIDATES

| S.No | VILLAGE | NAME | S/O - W/O |
|---|---|---|---|
| 1 | AREKODU | AREMPULA SUNITHA | RAMARAO |
| 2 | AREKODU THANDA | GUGULOTH MANGAMMA | SHANKAR |
| 3 | KACHIRAJUGUDEM | DHARAVATH SANTHU | BHEEMLA |
| 4 | KASNA THANDA | BANOTH PAPA | LINGA |
| 5 | THANAGAMPADU | JARPULA ASHWINI | RAMDAS |
| 6 | MANGALAGUDEM | MEKALA SATHYANARAYANA | MUTHAIAH |
| 7 | THEERDHALA | BHUKYA PRAMEELA | NAGARAJU |
| 8 | POLEPALLI | BATHINI MAHESH | KRISHNA |
| 9 | KONDAPURAM | DANDYALA VANI SRI | VENKATESWARA RAO |
| 10 | THALLAMPADU | KUMMARI AMBEDKAR | RAMULU |
| 11 | AREMPULA | BANDI SATHISH | VENKATESWARLU |
| 12 | CHINTHAPALLI | AREMPULA KALAVATHI | RAMAIAH |

## KUSUMANCHI CONGRESS PARTY SARPANCH CANDIDATES

| S.No | VILLAGE | RESERVATION | NAME | S/O - W/O |
|---|---|---|---|---|
| 1 | AGRAHARAM | GEN (W) | MALLELA SWATHI | UPENDAR |
| 2 | AZMEERA HEERAMAN THANDA | GEN (W) | AZMEERA AMANI | NARASIMHA |
| 3 | CHEGOMMA | GEN (M/W) | BOLIKONDA VENKANNA | RAMAIAH |
| 4 | CHOWTAPALLI | BC (M/W) | MOKKA RAMAKRISHNA | VENKATESWARLU |
| 5 | CHADYA THANDA | ST (M/W) | BANOTH BONGA NAIK | BALU |
| 6 | ESWARA MADHARAM | GEN (M/W) | NANDIREDDY VEERA REDDY | PEDDA LACHCHI REDDY |
| 7 | GAIGOLLAPALLI | ST (W) | JATOTH JAYANTHI | VENKATESH |
| 8 | GURAVAIGUDEM | ST (M/W) | BANOTH VEERANNA | KASHNA |
| 9 | JAKKEPALLI | GEN (M/W) | PEDAVEETI SRINIVASA REDDY | BHASKAR REDDY |
| 10 | JELLA CHERVU | GEN (W) | ITHAGANI VENKATARAMANA | NAGESWARA RAO |
| 11 | JUJJULARAOPETA | SC (M/W) | JALLEPALLI UPPAIAH | LACHCHAIAH |
| 12 | KESHAVAPURAM | ST (W) | BANOTH MAMATHA | SHANKAR |
| 13 | KISTAPURAM | SC (M/W) | ERRI VENKANNA | PRAKASHAM |
| 14 | KOTHURU | BC (M/W) | LODIGA NELAKANTAM | LINGAIAH |
| 15 | KOKYA THANDA | ST (M/W) | HALAVATH VEERAIAH | THULYA |
| 16 | LINGARAM THANDA | ST (W) | BANOTH PUSHPAVATHI | RAVI |
| 17 | LOKYA THANDA | GEN (M/W) | VADITHYA VENKATESH | SOMLA |
| 18 | MALLEPALLI | BC (W) | MUNGI SARITHA | HANUMANTHA RAO |



## జోసెఫ్ మృతి సామాజిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

**టీ మీడియా , నవంబర్ 29, ఖమ్మం రూరల్**

మాజీ రిటైర్డ్ లెక్చరర్, కేవీపీఎస్ నాయకులు ఇనపనూరి జోసెఫ్(80) మృతి సామాజిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. రాజీవ్ గృహకల్పలో జోసెఫ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. జోసెఫ్ మృతదేహంపై పోతినేని ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడారు. ఖమ్మం జిల్లా సామాజిక, ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి, అభ్యుదయ సాహిత్యాన్ని కొత్త తరానికి చేరవేయడంలో జోసెఫ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. జోసెఫ్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జోసెఫ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కానూరి హిమబిందు, బండి రమేష్, వై.విక్రమ్, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, బండారు రమేష్, నందిపాటి మనోహర్, షేక్ బషీరుద్దీన్, ఎస్.నవీన్ రెడ్డి, బీవీకే ఇంచార్జ వై.శ్రీనివాసరావు, రిటైర్డ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నాయకులు నందిగామ కృష్ణ, కేవీ. నవీన్, ఆర్.ప్రకాష్, గోపి, బత్తుల లెనిన్, గుమ్మడి నర్సయ్య, బాబురావు, బీబీ, ఉపేందర్, జలెందర్ తదితరులు ఉన్నారు.



## క్రియేటివ్ హైస్కూల్‌లో ఏమేజింగ్ ఏమేజాన్ డే

**టీ మీడియా , నవంబర్ 29, గాంధీచౌక్**

క్రియేటివ్ హైస్కూల్‌లో శనివారం యుకెజి విద్యార్థుల ఆధ్వర్యంలో Animal Day నిర్వహించి జంతువులను ఎలా కాపాడుకోవాలో, అవి కూడా మనతో పాటే మన జీవనంలో ఒక భాగమై ఉండుట వాటిని దయతో ప్రేమతో చూడాలి, మన చుట్టూ చెట్లలను, పచ్చదనం కాపాడుకోవుట అనే నేపథ్యంతో విద్యార్థులు అద్భుతంగా జంతువుల వేషధారణలతో డాన్సులు, పాటలు, స్కిట్స్, స్పీచ్చెస్ లతో ప్రతి ఒక్కరికి ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిజ్జాల కౌశిక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

